మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 19 డిసెంబరు 2024 పేజీలు 8

# వింజమూరు రైతుబిడ్డ శాస్త్రవేత్త





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కోయిల్‌కొండ మండలం వింజమూరు గ్రామానికి చెందిన కొత్తూరు గ్రీష్మారెడ్డి శాస్త్రవేత్త అయ్యారు. అగ్రికల్చర్ సైంటిస్ట్ రిసర్చ్ సర్వీస్ పరీక్షలు వ్రాసి కేంద్ర ప్రభుత్వ శాస్త్రవేత్త ఉద్యోగం సాధించారు. అగ్రికల్చర్ సైంటిస్ట్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ పరిధిలో ఈమె ఉద్యోగం సంపాదించారు. వింజమూరు గ్రామానికి చెందిన రైతు కుటుంబం శ్రీనివాస్‌రెడ్డి, ప్రసన్నల కుమార్తె గ్రీష్మారెడ్డి ఇటీవల నిర్వహించిన అగ్రికల్చర్ రిసర్చ్ సర్వీసేస్ పరీక్షలు వ్రాసింది. దేశవ్యాప్తంగ అనేక మంది ఈ పోటీ పరీక్షలకు హాజరు కాగా 30 మందిని శాస్త్రవేత్తలుగా ఎంపిక చేసినట్లు తెలుస్తుంది. ఇందులో 10 మందికి పోస్టింగ్ ఇవ్వగా గ్రీష్మారెడ్డి ఒకరు. కేంద్ర వ్యవసాయ శాఖ పరిధిలో శాస్త్రవేత్త ఉద్యోగం పొందిన ఈమెకు గ్రామస్తులు అభినందించారు.

# ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి - జిల్లా ఎస్పీ




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో 8 లక్షల రూపాయలతో జాజాపూర్ గ్రామంలో...26 సీసీ కెమెరాలు, పోలీసు స్టేషన్లో...03 కొల్లంపల్లి గ్రామంలో...011 సీసీ కెమెరాలు, చిన్న జట్రం గ్రామంలో...05 సీసీ కెమెరాలు, అప్పిరెడ్డిపల్లి గ్రామంలో...06 సీసీ కెమెరాలు మొత్తం 51 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ఆయా గ్రామాల గ్రామ పెద్దలతో కలిసి బుధవారం సాయంత్రం రూరల్ పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను ఎస్పీ గారు కోరారు. గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామానికి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన తెలుస్తుందని, గ్రామంలో ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సిసి కెమెరాలు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల జిల్లా కమాండ్ కంట్రోల్ నుండి మరి హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించవచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం మరియు అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి గారులి మాట్లాడుతూ... జిల్లాలో నేరాలు అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు పెట్టడం ఇలాంటి మంచి ఆలోచన తీసుకురావడం ఎస్పీ గారిని అభినందిస్తున్నానని, ఇలాగే జిల్లాలో నేరాల నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, అందుకు పోలీసులకు సహకరించాలని అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని తెలిపారు.రూరల్ పరిధిలోని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చిన నాయకులను, గ్రామ పెద్దలను ఎస్పీ ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించి, ఘనంగా సన్మానించడం జరిగింది వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి గారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, ఎస్ఐ లు రాముడు, వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల ఆదాయాలను పక్కాగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలకు వచ్చే ఆదాయాలను పక్కాగా నిర్వహించి,అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల, ఐజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీలకు మంజూరైన నిధులు, వాటి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. 15వ ఫైనాన్స్, సీఎం అష్యూరెన్స్ ఫండ్, పన్నులు, గృహ నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చిన ఆదాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఆదాయాన్ని సరైన అకౌంటింగ్ ప్రక్రియలతో నిర్వహించి, చార్టెడ్ అకౌంటెంట్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆడిట్ చేయించాలన్నారు. నిధులను ఇతర పనులకు మళ్లించకుండా పద్ధతి ప్రకారం ఖర్చు చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగవంతం వివిధ స్కీముల నుండి వచ్చిన నిధుల ద్వారా చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా స్వచ్ఛ భారత్ నిధుల కింద చేపట్టిన మరుగుదొడ్లు,పబ్లిక్ టాయిలెట్స్, కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనులను త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని, పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వారం వరకు నిధుల వివరాలను సమగ్రంగా అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ కమిషనర్లు, డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పారదర్శకంగా చేయాలి

## - విజయేందిరబోయి





**గండీడ్ మేజర్ న్యూస్:** అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గండీడ్ మండల కేంద్రంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని అన్నారు.సర్వే ను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం ఎమ్మార్వో కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు తప్పనిసరిగా నాణ్యమైన భోజనాన్నే అందించాలని సిబ్బందికి సూచించారు.వంటగది,స్టోర్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని,డెలివరీ కోసం వచ్చే మహిళలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికి సకాలంలో వైద్యం అందే విధంగా చూడాలని డాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగలక్ష్మి,ఎంపీడీవో దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# యం.ఎన్. జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో క్యాన్సర్ అనుమానిత మహిళలకు హైదారాబాద్ లోని ప్రముఖ యం.ఎన్. జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి మహేష్, సన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, సురభి నర్సమ్మ లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం కోట్ల రూపాయల విలువ చేసే మామోగ్రామి యంత్రాలను ఈరోజు జిల్లాకు తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్ పారిశుధ్య మహిళా సిబ్బంది, ఇతర గ్రామాల్లోని క్యాన్సర్ అనుమానిత మహిళలను 102 వాహనం ద్వారా ఇక్కడికి తీసుకురావడం జరిగిందని అందరూ క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా బి.పి. షుగర్, టి.బి వంటి పరీక్షలు సైతం ఈరోజు ఇక్కడే ఉచితంగా నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ వనపర్తి జిల్లాకు ఖరీదైన వైద్య పరికరాలు తెచ్చి ఉచితంగా క్యాన్సర్ వైద్య పరిక్షలు నిర్వహించినందుకు యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యానికి, సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కృతజ్ఞతలు తెలిపారు. సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ అనేది తన నలుగురి కుటుంబ సభ్యుల పేర్లతో సత్తయ్య, ఆదర్శ్, నర్సమ్మ, అభిలాష్ పెట్టడం జరిగిందని తెలియజేశారు. సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యురాలు, ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ సురభి నర్సమ్మ మాట్లాడుతూ మహిళలు కుటుంబం పై పెట్టే దృష్టి తన ఆరోగ్యం పై పెట్టరని అందువల్ల ఆరోగ్యం క్షీణించాక బాధ పడుతుంటారన్నారు. తన తల్లి క్యాన్సర్ వ్యాధితో 1996 లో మరణించిందని, అందుకే మహిళలకు ఆరోగ్య పరంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో సన చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, కలక్టర్ సతీమణి డా. నిపున్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పి. కృష్ణ, యం.ఎన్.జే హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

గురువారం
19 డిసెంబరు 2024

## నల్లచెరువు కట్ట పట్టణ ప్రజలకు నడక. వ్యాయామం చేసుకునేందుకు అణువుగా అభివృద్ధి చేయాలి.
## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని నల్ల చెరువును పట్టణ ప్రజలకు నడక, వ్యాయామం చేసుకునేందుకు వీలుగా అభివృద్ధి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, మున్సిపల్ అధికారులతో కలిసి నల్ల చెరువును సందర్శించారు. పట్టణ ప్రజలకు, ఉదయం, సాయంత్రం కాలి నడక, వ్యాయామం చేసుకునేవిధంగా కట్టను అభివృద్ధి చేయాలని అందుకు అవసరమైన డి.పి.ఆర్.ను సిద్ధం చేసి ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి పై నుండి భారీ వాహనాలు నడవకుండా గేట్ పెట్టాలని సూచించారు. ప్రజలు నడకతో పాటు వ్యాయామం చేసుకునే విధంగా ఓపెన్ జిమ్, పిల్లలు ఆదుకునేందుకు వీలుగా ఆట వస్తువులు, రెండు దిక్కుల అందమైన మొక్కలు వంటివి అభివృద్ధి చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ మహేష్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, వైస్ చైర్మన్ కృష్ణ, మున్సిపల్ డి. ఈ యునస్, ఏ. ఈ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## నర్సరీ పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**అమరచింత, మేజర్ న్యూస్ :** నర్సరీల పెంపకంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఆదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులకు ఆదేశించారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లెలోని రైతు వేదిక సమీపంలో పెంచుతున్న నర్సరీ ని సంచిత్ గంగ్వార్ పరిశీలించారు. నర్సరీ మొక్కలకు ప్రతిరోజు నీరు పట్టి పెంచాలని సూచించారు. నర్సరీ పెంపకం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన నిర్వాహకులకు హెచ్చరించారు. అలాగే మండల పరిధిలోని కిష్టం పల్లిలో పెంచుతున్న నర్సరీని డిఆర్డిఓ పీడి. ఉమాదేవి ఏపిడి సుల్తాన్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో రఘు, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జిల్లాస్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలను ఈ నెల 20న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో జిల్లా సైకలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యం లో 16 సంవత్సరాల లోపు బాల బాలికలకు సబ్ జూనియర్స్ , 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు జూనియర్స్, 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు, పురుషులకు సీనియర్స్ కు రోడ్ స్పీడ్ సైకలింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు డివైస్ ఓ వెంకటేష్ శెట్టి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలోని సీఎం కప్ సైక్లింగ్ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే పోటీలకు అర్హులని, పోటీలలో పాల్గొను సైకిలింగ్ రైడర్స్ స్వంత సైకిల్ తో, హెల్మెట్ , షూస్ ధరించి పాల్గొనాలని వారు తెలిపారు. ఈ సైకిల్ పోటీలలో గెలుపొందిన విజేతలను ఈనెల 27 నుండి 29 వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో జరుగు సీఎం కప్ సైకలింగ్ పోటీలకు పంపుతామని, బాలికలకు 5 కిలోమీటర్లు, బాలురకు 10 కిలోమీటర్లు సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు సాయినాథ్, విష్ణువర్ధన్,ఈశ్వర్, నరేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలి.
## పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రుణమాఫీ కానీ అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలని కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం పాలమూరు జిల్లా కేంద్రంలో జరిగిన మహబూబ్ నగర్ మహాజనసభలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డికి రైతు రుణమాఫీకి సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలలో ఋణ మాఫీ కానీ రైతు ల జాబితా ఇచ్చామని తెలిపారు. కల్వకుర్తి డీసీసీబీ బ్రాంచ్ లో రుణమాఫీ కాకుండా మిగిలిన రైతులు చాలా మంది కార్యాలయం చుట్టూ తిరిగుతూ ఇబ్బంది పడుచున్నారని జనార్దన్ రెడ్డి వివరించారు. డిసిసిబి చైర్మన్ వెంటనే స్పందించి రుణమాఫీ కానీ రైతుల జాబితా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రుణమాఫీ వర్తింపజేయాలని జనార్దన్ రెడ్డి కోరారు, ఈ కార్యక్రమంలో రంగాపూర్ చైర్మన్ సురేందర్ రెడ్డి, చారకొండ చైర్మన్ గురువయ్య గౌడు, మిడ్జిల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గోపనపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే ప్రారంభం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో గ్రామ నక్ష సర్వేలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లను దింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ పరుశురాం కాంగ్రెస్ నియర్ నాయకులు సురేందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు రాంబాబు అనంత విజయ భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ పకీరన్న రామస్వామి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమావేశమైన మార్కెట్ కమిటీ పాలకవర్గం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నిన్న బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవి బాధ్యతలు చేపట్టిన తొలి పాలకవర్గ సమావేశం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ముందుగా పిఏసీఎస్ చైర్మన్ మాడేమోని నర్సింలు ఏఎంసి చైర్మన్ హరలింగంకు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఈసమావేశానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,డైరెక్టర్లు కొత్త నరేష్,తోకల పద్మమ్మ,నరసింహులు,గొల్ల వెంకటేష్ యాదవ్,కేతావత్ శంకర్ నాయక్,పిట్టల లాలయ్య,బిల్లకంటి పురుషోత్తం రెడ్డి,ఎండి జమీరుద్దీన్,శివకుమార్,రొక్కం చంద్రకాంత్,రొక్కం రాఘవేందర్,మార్కెట్ సెక్రటరీ రమేష్,లు హాజరై మార్కెట్ యార్డ్ లో ఉన్న వివిధ,సమస్యలైనా ముఖ్యంగా ప్రహరి గోడ,రైతులకు త్రాగునీరు,రైతులకు మరుగుదొడ్లు సౌకర్యం,విద్యుత్ దీపాలు కల్పన మొదలగు సమస్యలపై చర్చించి పరిష్కరించే విధంగా అందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

## డిగ్రీ పీజీ ట్యూషన్ ఫీజు 28 వరకు చెల్లించండి

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ రెండవ సంవత్సరం, మూడో సంవత్సరం మరియు పీజీ రెండవ సంవత్సరం ట్యూషన్ ఫీజు బకాయిలు చెల్లించుటకు డిసెంబర్ 28 వరకు అవకాశం కల్పించినట్లు ఎం వి ఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కి పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి సత్యనారాయణ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో సి బి సి ఎస్ 2018 నుండి 2023 వరకు అడ్మిషన్ పొంది ఏదేని అనివార్య కారణాల వలన ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ డిగ్రీలను పూర్తి చేయాలని తెలిపారు. పీజీలో 2020 నుండి 2023 వరకు అడ్మిషన్ పొందిన రెండవ సంవత్సరంలో అడ్మిషన్ తీసుకొని వారు ఫీజు బకాయిలు చెల్లించి తమ పీజీ ను పూర్తి చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్సైట్ను సందర్శించాలని లేదా స్టడీ సెంటర్ ను గాని 7382929609 కు సంప్రదించాలని తెలిపారు.

## చేయూత చిల్డ్రన్ హెూమ్ ను సందర్శించిన అదనపు జేసి..



**వనపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ గారు సంచిత్ గంగ్వార్ చేయూత చిల్డ్రన్ హెూమ్ నో ను సందర్శచారు అక్కడ వసతి పొందుతున్న విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, విద్య ,మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు దానితోపాటు అక్కడ ఉన్నా వంటగదిని, బాత్రూమ్స్ ను, పిల్లలు నివాసం ఉంటున్న గదిని, బెడ్ షీట్ ని పరిశీలించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం రాంబాబు , పివైసి యాదమ్మ, ఓం నిర్వాకులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## చిన్నంబావి మండలాన్ని విసిట్ చేసిన అడిషనల్ డిఆర్డిఓ నాగేంద్రం



**చిన్నంబావి మేజర్ న్యూస్:** ఈరోజు చిన్నంబాయి మండలనికి అడిషనల్ డిఆర్డిఓ శ్రీ నాగేంద్రం సార్ గారు విజిట్ చేయడం జరిగినది కార్యక్రమంలో భాగంగా పెద్దమార్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టదలచిన కమ్యూనిటీ సైనిటరీ కాంప్లెక్స్ మార్కెట్ ను పరిశీలించడం జరిగినది మరియు నర్సరీ పనులను పరిశీలించి విత్తనాలు వేసిన పిదప సకాలంలో రాణి ఎడల తిరిగి విత్తనాలు వేయాలని సూచించారు తదుపరి మండల కార్యాలయం నందు అందరు పంచాయతీ కార్యదర్శులకు, టి ఏ లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు మరియు మేట్లకు రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనులు సద్వినియోగం అయ్యే విధంగా కల్పించాలని మరియు ఈ ఆర్థిక సంవత్సరం టార్గెట్ ను పూర్తి చేసుకోవాలని ఆదేశించారు మరియు ఉపాధి హామీ పనులకు సంబంధించిన ప్రతి రికార్డును ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని నర్సరీల యందు కచ్చితంగా రికార్డులు ఉంచుకోవాలని నర్సరీల సంరక్షణలో ఏమాత్రం అలసత్వం వహించకుండా చూడాలని సూచించారు ఈ సమావేశానికి ఎంపిడివో రమణారావు ఏపీవో పంచాయత్ కార్యదర్శులు టిఏ లు, ఎఫ్ఏ లు మరియు మెట్లు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన...




**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మండలం లోని మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇంద్రజాలా ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. బుధవారం ఇంద్రజాలీకుడు వెంకట్రాములు ఆధ్వర్యంలో ఇంద్రజాలంపై రకరకాల ప్రదర్శనలు చేశారు. తాడుతో వేసిన బందనాలను క్షణములో విప్పుకోవడం,నోటితో తాగిన నీటిని చెవిలో నుండి రప్పించడం,పదునైన వస్తువులను మింగి తిరిగి బయటికి రప్పించడం వంటి అంశాలతో కూడిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగులు మార్చే కార్డులు, వస్త్రాలతో కాగితం పువ్వుల సృష్టించడం వంటి అంశాలు విద్యార్థులలో మరింత ఆసక్తిని కలిగించాయి. అనంతరం మేజీషయన్ వెంకట్ రాములును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి ఉపాధ్యాయులు సిద్దిరాములు, త్రిగుణ, మల్లేశం, సంతోష్ భీమయ్య, మల్లయ్య,అహమద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చిన్న రాజమూర్ ఆంజనేయ స్వామినీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఆలా



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ అంజన బ్రహ్మోత్సవాల సందర్భంగా. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి. స్వామివారిని దర్శించుకుని ఆలయంలోని ప్రత్యేక పూజలను చేశారు. ఆలయ అర్చకులు గ్రామ తెరాస నాయకులు వారికి స్వాగతం పలికి చాలువతో సత్కరించారు.. అనంతరం దేవరకద్ర తేరస యువనాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని నిరుపేదలకు ఇంటిని మంజూరు చేసే పథకం"ఇందిరమ్మ ఇల్లు"నిన్న బుధవారం మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి, మల్లారెడ్డిపల్లి, ఇప్పటూరు, కారూర్, లోకిరేవు. గ్రామాలను ఎంపీడీవో జయరాం నాయక్ సందర్శించి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్న సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఏలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శిలకు దిశానిర్దేశం చేశారు.ఈకార్యక్రమంలో ఏపీఓ జ్యోతి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు,ఆయా గ్రామాల లబ్ధిదారులు ఉన్నారు.

## పట్నం నరేందర్ రెడ్డి కి బెయిల్ మంజూరు చేసినందుకు హర్షం

### - మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి.



**కోయిలకొండ మేజర్ న్యూస్:** లగచర్ల కేసులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో పాటు 24 మందిరైతులకు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసినందుకు కొత్లాబాద్( మాజీ ఎంపీటీసీ) భీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా భీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడకుండా ధైర్యంగా ఉంటారని ఆయన తెలియజేశారు. ప్రజల మన్ననలు పొందిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రజల ఆశీర్వాదంతోనే బయటకు రావడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా ప్రజలు స్థానిక సంస్థల ఎలక్షన్ లో భీ ఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్,పోలీసులు దాడి

**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జక్లేర్ గ్రామ శివారులోని మంగళవారం నీరటి కుర్మయ్య వ్యవసాయ పొలంలో పేకాట (పత్తలాట) ఆడుతుండగా పోలీసులకు సమాచారం రాగా నారాయణపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు,మక్తల్ పోలీస్ లు అక్కడికి చేరుకొని ముగ్గురు వ్యక్తులని,07 బైకులను,04 సెల్ ఫోన్లు, 3740/- రూ .లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్,ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## నేడు రెండు గంటల విద్యుత్ అంతరాయం.

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండలం 33/12 కే.వి. కానుకుర్తి ఫీడర్ మరమ్మత్తు పనుల కారణంగా లోకుర్తి సబ్ స్టేషన్ పరిధిలోని లోకుర్తి ,ఆశన్ పల్లి , చాకల్ వానిపల్లి, ఎల్సన్ పల్లి ,పిడెంపల్లి, కందెన్ పల్లి గ్రామాలకు మధ్యాహ్నం 3గం.ల నుండి 5గం. ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దామర్ గిద్ద ఏఈ అనిల్ కుమార్ తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## వనపర్తి డిగ్రీ కళాశాల 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈనెల 22 వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ఉత్సవాలకు కాలేజీలో చదివి ఐఏఎస్ ఐపీఎస్ అయిన వారు ఆహ్వానితులు హాజరవుతారు అలాగే సాయంత్రం ఎంపీ మల్లు రవి , ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, పూర్వపు అధ్యాపకులు, నాన్ టీచింగ్ అధ్యాపకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కనుక 1974 నుండి 2024 వరకు పూర్వపు విద్యార్థిని, విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు అందరూ సకాలంలో పాల్గొనాలని పత్రికా ముఖంగా ఆహ్వానిస్తున్నాము. స్థలం: డిగ్రీ కళాశాల భవనం గోపాల్పేట రోడ్డు నర్సింగాయపల్లె శివారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
### - పంట రుణాల లక్ష్యం సాధించాలి
### - బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి వంద శాతం లక్ష్యం సాధించేందుకు బ్యాంకర్ లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో బ్యాంకర్లు,వివిధ శాఖల అధికారులతో రైతులకు పంట రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల కు బ్యాంక్ లింకేజి రుణం,మహిళా శక్తి యూనిట్ లకు రుణం, ఇతర అంశాల పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2024-25 సంవత్సరానికి రెండవ త్రైమాసం సెప్టెంబర్ చివరి నాటికి 45.78శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి హామీ కార్యక్రమం (%ాఎీజు+ా%) కింద వచ్చిన దరఖాస్తులు ఎక్కువగా తిరస్కరణకు గురి అవుతున్నాయని,వీటిని కేసు వారీగా పరిష్కరించి రుణం మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం కింద బ్యాంక్ రుణం,బ్యాంక్ లీకేజి ద్వారా విరివిగా రుణ సహాయం అందించాలని కోరారు.ఎస్.సి.కార్పొరేషన్,ఎస్.టి కార్పొరేషన్ పెండింగ్ యూనిట్ లకు రుణ సహాయం అందించాలని అన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా మేకలు,గొర్రెలు, కోళ్లు,పందుల పెంపకం యూనిట్ లకు దరఖాస్తు చేసుకున్న వారికి సబ్సిడీ రుణం మంజూరు చేయాలని అన్నారు. నాబార్డ్ డి.డి.ఎం.షణ్ముఖ చారి మాట్లాడుతూ వ్యవసాయ మౌలిక వసతుల రుణం కింద 63 కోట్లకు గాను56 కోట్ల రుణం అందించినట్లు తెలిపారు. ఇంటర్ నెట్ సౌకర్యం లేని ప్రాంతాల్లో బ్యాంకులకు ప్రతిపాదనలు పంపిస్తే వి.శాట్ పరికరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అదే విధంగా డైరీ సహకార సంఘాలు డి.సి.సి.బి ద్వారా దరఖాస్తు చేసుకుంటే మైక్రో ఏ.టి.ఎం.లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆర్.బి. ఐ లీడ్ డిస్ట్రిక్ట్ అధికారి పృథ్వి మాట్లాడుతూ బ్యాంకర్ లు వాడకుండా ఉన్న బ్యాంక్ అకౌంట్ లను కె.వై సీ, ఈ కె.వై.సి చేసి తిరిగి వాడుకలోకి తీసుకు రావాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఎల్.డి.ఎం.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. డిజిటల్ సేవా మోడల్ సి.ఎస్.సి.సెంటర్ ఏర్పాటు పోస్టర్ ఆవిష్కరణ మహబూబ్ నగర్ జిల్లాలో 100 మోడల్ సి ఎస్ సి , ఐ సి టీ కేంద్రాలను ఏర్పాటు చేయడం కొరకు బుధవారం జరిగిన జిల్లా బ్యాంకర్ల సమావేశంలో మహిళ శక్తి కింద జిల్లాలో 25 మంది మహిళపొదుపు సంఘం మహిళలను గుర్తించారు. వీరికి పి ఎం ఈ జి పి ద్వారా రుణం మంజూరు చేయాలని బ్యాంకర్లకు, సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల జారీచేశారు జిల్లాలో మారుమూల గ్రామాల్లో డిజిటల్ సేవలతో పాటు బ్యాంకింగ్ ఆధార్ సేవలను అనుసందనిస్తు 100 నిరుద్యోగులకు ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద ఉపాధి అవకాశం కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తేవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ బేతోజు హరికృష్ణ కుమార్,సి.యస్ స్సి జిల్లా మేనేజర్ అనిల్ పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల నేతలపై పెట్టిన అక్రమ కేసు కొట్టివేత



**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ 2020 సంవత్సరంలో దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ, సిఐటియు టియూసిఐ,ఐఎన్ టియుసి ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ సందర్భంగా పెట్టిన అక్రమ కేసును బుధవారం కోర్టు కొట్టి వేసిందని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు భారీ కార్మిక ర్యాలీ ఆందోళన నేపథ్యంలో నాటి ప్రభుత్వం కక్షపూరితకంగా కార్మిక సంఘాల నేతలపై అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. కేసును సిపిఐ నేత ప్రముఖ న్యాయవాది బి. పరమేశ్ గౌడ్ నేతృత్వంలో దాదాపు నాలుగు సంవత్సరాలుగా కొనసాగిందన్నారు.బి.పరమేశ్వర్ గౌడ్ కార్మిక హక్కుల కోసం, తాడిత పిడిత ప్రజల బాగుకై నిరంతరం పోరాటలు సాగించే కార్మిక సంఘాల నేతల పక్షాన బలంగా వాదనలు వినిపించారని వారు తెలిపారు. కేసును మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మూడవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు గౌరవ న్యాయమూర్తి కేసు పూర్వపరాలను పరిశీలించి కొట్టివేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు డి పరమేష్ గౌడ్,ఆర్,ఆర్. మన్యం,కార్మిక సంఘాల నాయకులు కురుమూర్తి,సురేష్,వెంకటేష్, రాములు యాదవ్, సత్యనారాయణ రెడ్డి, రామ్మోహన్, చంద్రకాంత్, ఖమర్ ఆలీ, రాజేశ్వర్, విజయవర్ధన్ రాజు,కే రామదాస్,తిరుమలయ్య ఎర్ర నర్సింహులు, అలీం,సునిత పాల్గొన్నారు.

## మహాజన సభ సమావేశం విజయవంతం




**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన డిసిసిబి కార్యాలయంలో బుధవారం జరిగిన మహాజనసభ సమావేశం విజయవంతమైంది. ఈ సందర్భంగా అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీ నాటికి బ్యాంకు యొక్క డిపాజిట్లు దాదాపుగా 400 కోట్లకు చేరుకున్నాయన్నారు. బ్యాంకు ద్వారా 670 కోట్ల స్వల్పకాలిక రుణాలు, 170 కోట్ల దీర్ఘకాలిక రుణాలు, 286 కోట్ల రుణాలను రైతులు,వినియోగదారులకు అందజేశామన్నారు. రుణ వసూళ్లలోనూ ప్రగతిని కనబరుస్తూ ఆర్బిఐ నుండి వీక్ బ్యాంక్ స్టేటస్ తొలగిపోయేలా ఉద్యోగులు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఆర్బిఐ అనుమతితో త్వరలోనే బ్యాంకు వినియోగదారులందరికీ మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం లో మార్చి 31 నాటికి 1800 కోట్ల బిజినెస్ టర్నోవర్ ను లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షులు కొరమోని వెంకటయ్య, బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి పురుషోత్తం రావు, డైరెక్టర్లు, ఉమ్మడి జిల్లాకు సంబందించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది

### - టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర నాయక్



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమైందని టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్ అన్నారు. ఉద్యమంలో భాగంగా 2011లో అక్రమ కేసు నమోదైన వారు బుధవారం కోర్టుకు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు, ఉద్యోగులను నాటి ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించిందన్నారు. పోలీసుల అరెస్టులు జైలు జీవితాలకు భయపడకుండా ఉద్యోగులే ముందు బాగా నడిచారని తెలిపారు. కోర్టుకు హాజరైన వారిలో చంద్రకాంత్ రెడ్డి,సత్తయ్య, రవికుమార్,డేవిడ్, నరసింహారెడ్డి, రాములు, మహిళా ఉద్యమ నాయకురాలు చంద్రకళ,శివ లీల,శివ రత్నమ్మ,సుభద్రతో పాటు మొత్తం 22 మంది ఉన్నారు.కోర్టు కేసును 2025 జనవరి 31న వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అకారణంగా కోర్టుకు తిరుగుతున్న తెలంగాణ ఉద్యమకారులపై బనాయించిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. అక్రమ కేసు విషయంలో న్యాయ సేవలు అందిస్తున్న న్యాయవాది వినోద్ కుమార్ కుధన్యవాదాలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
గురువారం
19 డిసెంబరు 2024

## కేంద్ర మంత్రిని కలిసిన శివ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవ బృందం అధ్యక్షుడు శివ కుమార్ బుధవారం ఢిల్లీలో సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒకటే దేశం ఒకటే ఎన్నికలు పై చర్చించి, దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం వలన కలిగే లాభాలు పై శివకుమార్ కేంద్రమంత్రికి వివరించినట్లు తెలిపారు, వివిధ రాష్ట్రాల నుంచి సేవ రంగంలో కృషి చేస్తున్న యువత అంత "సంవిధాన్ సపోర్ట్ " అనే బృందంగా కలిసి దేశం మొత్తం లో ఉన్న పార్లమెంట్ సభ్యులను పార్టీలకు అతీతంగా కలిసి ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. స్వామి వివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి మంత్రికి వివరించడంతో మంత్రి శివకుమార్ ను అభినందించారు, ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంవిధాన సపోర్ట్ సభ్యుడు మౌళి కిషోర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన అంబటిపల్లి వాసి



**లింగాల,మేజర్ న్యూస్:** మారుమూల ప్రాంతాల్లోని గ్రామీణులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి నిర్వహించిన సీఎం కప్ ఖోఖో పోటీల్లో మండల పరిధిలోని అంబటిపల్లి వాసి ఎండి సాదిక్ రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో సాదిక్ చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అందరికీ స్ఫూర్తిదాయకమని గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు క్రీడాభిమానులు కొనియాడుతూ, రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రావీణ్యం కనబడుచాలని కోరుతూ సాదిక్ ను అభినందించారు.

## సెట్ ల నిర్వహణ ద్వారా పీయు ప్రతిష్ట పెరుగుతుంది
## ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్:** బుధవారం పాలమూరు యూనివర్సిటీ పరిపాల భవనంలో ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ,వివిధ సెట్ల నిర్వహణ ద్వారా యూనివర్సిటీ ప్రతిష్ట పెరుగుతుందని, తెలంగాణ వ్యాప్తంగా యూనివర్సిటీకి మంచి పేరు వస్తుందని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరం 2025 -26 బిపెడ్ డిపెడ్ కోర్స్ లలో అడ్మిషన్ పొందడానికి అర్హత పరీక్షను పాలమూరు యూనివర్సిటీ నిర్వహిస్తుందని, జనవరి నాలుగో వారము లేదా ఫిబ్రవరి మూడో వారం ,మార్చి మొదటి వారంలో పీ యూ లో నాక్ పీర్ బృందం సందర్శిస్తుందని అన్నారు.

## ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే



**అలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నమోదు ప్రక్రియ పరదర్శకంగా కొనసాగుతుంది అలంపూర్ మున్సిపాలిటీ నందు నాలుగో వార్డ్ లో వార్డ్ ఆఫీసర్ ఎండి షేక్షావలి ప్రజల ఇండ్ల దగ్గరికి వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు వార్డు ఆఫీసర్ మాట్లాడుతూ తమకి సరైన సమాచారం ఇచ్చి సహకరించాలననీ వార్డు నందు ప్రజలను సూచించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఈశ్వరయ్య ఆర్ ఐ మరియు వివిధ వార్ల నందు వర్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల నమోదు కార్యక్రమాన్ని అలంపూర్ మున్సిపాలిటీ నందు చేపట్టడం జరిగింది.

## మృతుడి కటుంబానికి ఆర్థిక సాయం చేసిన యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం కాశింనగర్ ఎర్రగట్టు తాండకీ చెందిన మూడవత్ రాములు బుధవారం అనారోగ్యం తో మృతి చెందారు. ఇట్టి విషయాన్నీ గ్రామ యువకులు హనుమంతు నాయక్, నీలేష్ నాయక్,గోపాల్ నాయక్, రాము నాయక్, గోపాల్ నాయక్ మరియు గ్రామస్తులు వనపర్తి జిల్లా యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ తెలుపడంతో వెంటనే స్పందించిన సాయి ప్రసాద్ యాదవ్ 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు యువ నేత సాయి ప్రసాద్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- మండల అధికారుల సమావేశంలో ఎంపిడిఓ ఆంజనేయులు**



**లింగాల,మేజర్ న్యూస్:** బాలల హక్కుల పరిరక్షణలకై కోరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. బుదవారం లింగాల మండల పరిషత్ కార్యాలయంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో బాలల హక్కుల రక్షణ,పిల్లల అక్రమ రవాణా నిరోధకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల అక్రమ రవాణా, బాధితులు నివాసం ప్రాంతం నుంచి వేరు చేయబడినట్లైతే అది కిడ్నాపింగ్ కింద కేసు నమోదు అవుతుందని తెలిపారు. అదేవిధంగా అక్రమంగా బాధితులను కోనుగోలు చేసినా, మరొకరికి బాధితులను అమ్మినట్లు అయితే చట్ట ప్రకారంగా నేరమని అన్నారు. మహిళల,బాలికల వ్యక్తిత్వానికి లేదా గౌరవానికి భంగం కలిగించినా, శారీరక మానసిక వేధింపులు శరీరంపై రకరకాలైన గాయాలతో కూడిన గుర్తులు కలిగిన, భయం, పిరికి తనం, అణిగి మణిగి ఉన్నట్లుగా ప్రవర్తించినా సంసిద్ధతతో ఉన్న అది ప్రాథమికంగా అక్రమ రవాణా కిందికి వస్తాయని అన్నారు. పిల్లల అక్రమ రవాణా సంబంధించిన సంఘటనలను ఎవరైనా గుర్తించగానే అత్యవసర పరిస్థితిగా భావించి పోలీస్ శాఖ 100 కు డయల్ చేయాలని అదేవిధంగా 181కు గాని 1098 హెల్ప్ లైన్ కి ఫోన్ చేయాలని సూచించారు. బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం చూపించబడిన విధంగా లైంగిక దాడికి పాల్పడితే 7 సంవత్సరాలు జైలు శిక్ష లేదా జరిమానా విధించబడుతుందని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం నేరమని అన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం బాలుడు 21 ఏండ్ల పూర్తి కానీ బాలురకు 18 సం లోపు బాలికలకు వివాహాలు చేయరాదని వెల్లడించారు. పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తూ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలని కోరారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేసినప్పుడే వీటిని నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు,ఎంపిఒ చంద్రశేఖర్, ఎంఇఓ బషీర్ అహ్మద్, వార్డెన్ కృష్ణయ్య, ఎంఆర్ఐ సీతారాం, ఐసీడీఎస్ సూపర్ వైజర్ గిరిజా, సఖి లీగల్ అడ్వైజర్ సరిత, చైల్డ్ ప్రోటాక్షన్ కేర్ మల్లేష్ యాదవ్, పి హెచ్ సి డాక్టరు ప్రశాంత్, కోనేరు సంస్థ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్, మొబిలైజార్ రజిత, అంగన్వాడి టీచర్లు, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలి

**- ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ**




**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 అందజేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 అందజేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లతో కలిసి బస్సు యాత్ర కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర బస్సు యాత్ర ఈనెల 15 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఆషాలను చైతన్యం చేస్తూ ఈ జాత రాష్ట్రంలో నలుమూలల తిరగడం జరుగుతుంది. ఈ జాత ఈనెల 24న నాగర్ కర్నూల్ చేరుతుంది. జాతకు స్వాగతం పలుకుతూ ఆశ వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అషాలతో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్,హర్యానా, మహారాష్ట్రలలో ఇస్తున్నట్లు ఫిక్స్ వెతనం 18000 ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు గత 30 సంవత్సరాల నుండి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గత 20 సంవత్సరాల నుండి ఆశలు ఎన్ హెచ్ ఎం స్కీముల్లో భాగంగా పనిచేస్తున్నారు. కరోనా లాంటి మహమ్మారి కాలంలోకూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించారు. డబ్ల్యూహెచ్ఓ సంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించింది. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ఆశాలను నేటికీ గుర్తించడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి, లెప్రసి సర్వే డబ్బులను వెంటనే చెల్లించి, పనికి తగ్గ పారితోషకం కాకుండా కనీస వేతనాలు అమలు చేసి, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిపొదిల రామయ్య ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వరలక్ష్మి జయమ్మ అధ్యక్షురాలు కళావతి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివ లీల, చెన్నమ్మ, ఓకుల, వెంకటమ్మ, శివ లీల, మమత, బేగం తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ సబ్ రిజిస్టర్ లపై ఫిర్యాదు చేసిన నాయకులు

**- దొంగ రిజిస్ట్రేషన్ లతో అధికారుల విధులు**
**- లంచాలు ఇస్తే సాధ్యం కానిది కూడా రిజిస్ట్రేషన్ అవుతుంది**



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దొంగ రిజిస్ట్రేషన్లకు అడ్డు అదుపు లేకుండా ఎవరి ఆస్తి అయితే మాకు ఏంటి మా పిక్చర్ లంచాలు ఇస్తే ఎవరికైనా రిజిస్ట్రేషన్ చేస్తామని అలంపూర్ సబ్ రిజిస్టర్ అధికారులు లంచాల అవతారంలో ఎత్తి విధులు నిర్వహిస్తున్నారని బుధవారం రోజు హైదరాబాదులోని డీఐజీకి మాజీ జెడ్పిటిసి రాజు, సీలింగ్ భూదానం భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు జయరాజు ,నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు లిఖితపూర్వకంగా వినతి పత్రం రాసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలంపూర్ సబ్ రిజిస్టర్ మౌనిక జూనియర్ అసిస్టెంట్ మరియు ఇంచార్జి సబ్ రిజిస్టర్ ఇబ్రహీంపై హైదరాబాదు డి ఐ జి ఆఫిస్ లో పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అలంపూర్ సబ్ రిజిస్టర్ ఆఫిస్ లో ఒక రైటర్ ఎంత చెబితే అంత ఇష్టం వచ్చినట్లు రిజిస్ట్రేషన్ లు చేస్తున్న. సబ్ రిజిస్టర్ తప్పుడు రిజిస్ట్రేషన్ లు చేయడానికి రెగ్యులర్ సబ్ రిజిస్టర్ ని సెలవు పెట్టిస్తున్న డాక్యుమెంట్ రైటర్స్ పట్టించుకోని ఉమ్మడి సబ్ రిజిస్టర్ ( డి ఆర్. ) రవీందర్ ఇతనికి నెల మాములు ఇస్తున్న సబ్ రిజిస్టర్ లు రైటర్లు ఇబ్రహీం అనే జూనియర్ అసిస్టెంట్ గ్రామ కంఠాల రిజిస్ట్రేషన్ లు ఇల్లిగల్ వెంచర్ ల రిజిస్ట్రేషన్ లు సిలింగ్ భూదానము భూముల రిజిస్ట్రేషన్ పంచాయతి సెక్రటరీలకు లంచం ఇచ్చి అసైన్ మెంట్ హౌస్ నెంబర్లు తిసుకోని రిజిస్ట్రేషన్ లు చేపిస్తున్న డాక్యుమెంట్ రైటర్ పిర్యాదు చేసిన మమ్మల్ని ఎవరు ఎం చేయలేరు అంటున్న రైటర్ ఒక వర్గం వారు సబ్ రిజిస్టర్ ని కబ్జా చేసి ఇష్టం వచ్చినట్లు రిజిస్ట్రేషన్ లు పట్టించుకోని రెవెన్యూ అధికారులు పుల్లూరు ఇల్లిగల్ వెంచర్ లు సర్వే నెంబర్లకు 243/%ూ%. 299. ,300 ,301 ,250 273 అసైన్ మెంట్ హౌస్ నెంబర్లు ఇచ్చి రిజిస్ట్రేషన్ లు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి సబ్ రిజిస్టర్ కి పిర్యాదు చేసిన అలంపూర్ నియోజకవర్గ సిలింగ్ భూదానము భూముల పరిరక్షణ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా రాష్ట్ర డిఐజికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిలో దైవచింతనను పెంపొంచాలి: రాజ్ కుమార్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి హాజరై ప్రతిఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి 21వ మహా పడిపూజ కార్యక్రమం భక్తుల జయజయ ద్వానాల మధ్య బుధవారం కన్నుల పండుగ జరిగింది. అయ్యప్పస్వామి మహా పడిపూజా కార్యక్రమానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు రాజ్ కుమార్ రెడ్డిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో ఆధ్యాత్మికను పెరిగేలా చూడాలని కోరారు. అనంతరం వందలాది మంది భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్ప పడిపూజ అనంతరం జరిగిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి రాజ్ కుమార్ రెడ్డి రూ.21 వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, పూజారులు, ఫౌండేషన్ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణం కొరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రికి వినతి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రంతో పాటు మాగనూరు, కృష్ణ,ఉట్కూర్, నర్వ, అమరచింత,ఆత్మకూర్ మండలాల పరిధిలోని పలు గ్రామాలకు రోడ్డు వ్యవస్థ లేక గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు, గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు గ్రామీణ రోడ్ల వ్యవస్థను పట్టించు కోకుండా గ్రామాలను నిర్వీర్యం చేయడం జరిగింది.అని ఇప్పటికీ రోడ్డు వ్యవస్థ లేక గ్రామంలోని ప్రజలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారు, ఆయా మండలాల్లోని రోడ్లు లేని గ్రామాలకు రోడ్లను వేయించాలని ఆలోచనతో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కని కలుసుకొని కొత్త బిటి రోడ్ల నిర్మాణం కొరకు దాదాపుగా47 కోట్లతో నిధులు కేటాయించాలని బుధవారము అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కని కోరడం జరిగింది, వెంటనే స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా మంత్రి కి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలోని శ్రీ అంబ భవాని దేవాలయ ప్రాంగణంలో బుధవారం 21వ శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజ సంబరాలు అంబరానంటాయి.మొదట బసవేశ్వర గుడి దగ్గర వేద మంత్రాలతో గురుస్వాములు పూర్ణా, పుష్కలాంబ సమేత శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి వారి కలశ ఊరేగింపు ప్రారంభించారు. అనంతరం పుర వీధులలో స్వామి వారిని ఊరేగించారు.మహిళలు మంగళ హారతులతో, కన్య, కత్తి, గంట, గద, పేరు గురుస్వాములంతా డీజే పాటలతో స్టెప్పులేస్తూ,స్వామియే శరణం అయ్యప్ప అనే వేద మంత్రాన్ని జపిస్తూ ముందుకు సాగారు.అదేవిధంగా మెల్ల మెల్లగా ఊరేగింపు అంబ భవాని గుడి దగ్గరకి చేరుకుంది. అక్కడ గణపతి,సుబ్రహ్మణ్య,పూర్ణా ,పుష్కలాంబ సమేత శ్రీ హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామి కి పుష్పాలతో అలంకరించి పదునెట్టంబడి వెలిగించి,అష్టోత్తర శతనామావళి ,మంగళ హారతులతో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన అయ్యప్ప స్వాములు,భక్తులు తీర్థ ప్రసాదాలతో పాటు భిక్ష స్వీకరించారు.ఇంత పెద్ద ఎత్తున తరలి వచ్చి ,మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అయ్యప్ప స్వాములకు, భక్తులకు మహేందర్ గురుస్వామి,శంభు లింగం గురుస్వాములు దామరగిద్ద సన్నిధానం తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.



## జిల్లా పరిషత్ హైస్కూల్ ను తనిఖీ చేసిన జిల్లా జడ్పీ సీఈఓ : భాగ్యలక్ష్మి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మొగల్ మడ్క జడ్పీ హైస్కూల్ ను బుధవారం జిల్లా జడ్పీ సీఈఓ భాగ్యలక్ష్మి తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం తయారు చేసి పెట్టాలని సూచించారు.అలాగే వంటగది, తరగతి గదులను పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎంత వరకు వచ్చింది అని ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి. ఈ. ఓ జ్యోతి,ఎంపీడీవో సాయి లక్ష్మి పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాత్రికేయులను సత్కరించిన ఆలయ సిబ్బంది బ్రహ్మోత్సవాల సందర్భంగా సేవలకు గుర్తింపు...



**మఖ్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు విజయ వంతంగా ముగియడం తోపాటు... జాతర ఉత్సవాల్లో తమ వంతు పాత్ర పోషించిన సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రాణేశాచారి, అరవిందాచారి, సిబ్బంది శ్రీనివాస్, జర్నలిస్టులు మామిళ్ల పృథ్వీరాజ్, లక్ష్మారెడ్డి , ఆంబాదాస్,రవి కుమార్, తిరుపతి వెంకటేష్, ప్రదీప్ కుమార్, గోవింద్, కార్తీక్, క్షీరానంద్ (సిద్దూ), హరి క్రిష్ణ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలి.

### - ఈనెల 24న ఆశా వర్కర్లతో బస్సు జాత.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీ నాగర్కర్నూలు జిల్లా కేంద్రానికి వచ్చే ఆశా వర్కర్ల బస్సు జాతాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ పిలుపు ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రజిత అచ్చంపేట పట్టణంలోఆశ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో గోడపత్రికను బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే రజిత మాట్లాడుతూ ఆశా వర్కర్లకుఎన్నికల ముందరమా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం ఇస్తామనివాగ్దానం చేశారు కానీ సంవత్సరం కావస్తున్న ఆ వాగ్దానం నెరవేరలేదు అని అన్నారు. ఎన్హెచ్ఎం స్కీం లో ఆశా వర్కర్లు గత 19 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నారు. వీరంతా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వారే రాత్రనకా పగలనకా ప్రజలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్నారు కానీ ఆశా వర్కర్లకు ప్రభుత్వం పనిని బట్టి పారితోషికం మాత్రమే ఇస్తున్నారని,ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డెలివరీ కేసుల సందర్భంగా అయితే రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలిపెట్టి వారికి సేవలు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు ఈనెల 24వ తేదీ నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి ఆశా వర్కర్ల బస్సు జాత వస్తుందని ఈ జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శివ లీల, నిర్మల, లక్ష్మి, పార్వతమ్మ, అలివేల, బాలమణి,సాయిలమ్మ, శ్యామల, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి.

### - నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు,




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ జిల్లాలోని రెవిన్యూ, నీటి పారుదల శాఖ, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్, శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ సాగునీటి ప్రాజెక్టు లైన మహాత్మా గాంధీ కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు, మార్కండేయ ప్రాజెక్టు, అచ్చంపేట ప్రాజెక్టు, కర్నే తండా ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులకు, అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అధికారులకు సూచించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ వివరాలను ప్రాజెక్టుల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగంగా సేకరించాల్సిన మొత్తం భూమి 25247.13 ఎకరాలకు గాను 21613.87 ఎకరాల భూమిని సేకరించామని, ఇంకా 3633.26 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని సంబంధిత అధికారులు త్వరితగతిన భూసేకరణ జరపాలని అధికారులను ఆదేశించారు. , నేషనల్ హైవే 167 కు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, తెలియజేశారు. ఈ విషయంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా అదన కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎం జి కే ఎల్ ఐ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ రెడ్డి, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యాదగిరి, నాగర్ కర్నూల్ ఆర్ డి ఓ సురేష్, అచ్చంపేట ఆర్డీవో మాధవి, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, ఏఈ, డి ఈ, ఈఈలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు - మట్టిలో మాణిక్యాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గ్రామీణ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాల లాంటివారని జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి అన్నారు. సీఎం కప్ లో భాగంగా స్థానిక మినీ స్టేడియం క్రీడా ప్రాంగణంలో మూడవరోజు కబడ్డీ టోర్నమెంట్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ఎంత సానబడితే అంత మెరుస్తారని వారిని కొనియాడారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందించబడుతుందన్నారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటే ప్రతి పనిలో చురుకుగా పనిచేస్తారని అందుకుగాను ప్రతి ఒక్కరూ పని కల్పించుకొని క్రీడలకు సమయాన్ని కేటాయించాలన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ అలబడుతుందని పేర్కొన్నారు. నిజమైన క్రీడాకారులు గెలుపోటములను సమాన స్థాయిలో స్వీకరిస్తారన్నారు. ప్రతి క్రీడాకారుడు స్నేహభావంతో మెలగాలని ఆమె హితవు పలికారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి వచ్చారని అలాగే జిల్లా స్థాయి నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచి నారాయణపేట జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలన్నారు. అనంతరం వారు కబడ్డీ ఆడుతూ ఆటలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ గొడుగు నరసింహులు, పిఈటిఎస్ -టి ఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, జెడ్పి కార్యాలయ సిబ్బంది జ్యోతి, రిటైర్డ్ పిఈటి గోపాలం, వ్యాయామదర్శకులు సాయినాథ్,బాలరాజ్,కతలప్ప,రామకృష్ణ రెడ్డి, శ్రీధర్ గౌడ్,వెంకటేష్, మౌలాలి, వేణుగోపాల్, భీమ్ రెడ్డి, పారిజాత, స్వప్న, రూప, శ్రీవాణి, పుష్పలత, కృష్ణవేణి, రాజేశ్వరి, రాజు,రాకేష్,రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఓఎంఐఎఫ్ సంస్థ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో శీల గార్డెన్ లో ఓఎంఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో బుదవారం రోజు ద్దపు 350 మందికి పైగా మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి ఐ శివ శంకర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ మొదలగు వాటి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, ప్రతి కళాశాలలో స్టూడెంట్స్, లెక్చరర్స్ తో కలిసి యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతలలో మహిళల కోసం గ్రామం లో నీ నేస్తం అనే కళాజాత ప్రోగ్రాం నిర్వహించి పోస్ట్ బాక్స్ లను ఏర్పాటు చేసి ఇబ్బందులలో ఉన్న ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే నీ నేస్తం బాక్స్ లో కంప్లైంట్ రాసి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు గోప్యం గా ఉంచుతామని చెప్పడం జరిగింది. అలాగే అమ్మాయి లు చిన్న వయస్సు లో ప్రేమ పేరుతో మోసపోవద్దు అని చెప్పడం జరిగింది. మీరు ముందుగా జీవితంలో స్థిరపడాలని కోరడం జరిగింది. కార్యక్రమం ఓఎంఐఎఫ్ ఈవ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏంజెల డెవిస్ ఓఎంఐఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్లు, హాజమ్మ, నారాయణ,మండల కో ఆర్డినేటర్ నర్సింహా, ఎల్లప్ప,ఆశమ్మా,కృష్ణ, పౌల్, ఈశ్వప్ప, ఈశ్వరమ్మ, అనురాధ, ఎల్లప్ప, రాములు, శాంతప్ప మరియు జోగిని మహిళలు, హెల్త్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మేఘన్న చేయూత.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన బోరవెల్లి దేవన్న అనారోగ్యంతో నిన్న రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చి మేఘన్న చేయూతగా ఆర్థిక సహాయం చేయవలసిందిగా కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మృతుడి కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో... మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోరవెల్లి భీమయ్య మరియు మాజీ డైరెక్టర్ రాజశేఖర్ యాదవ్ చేతుల మీదుగా మృతుడి పెద్ద కుమారుడు బోరవెల్లి కిష్టయ్య 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల మరియు గ్రామ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోరవెల్లి భీమయ్య మాజీ డైరెక్టర్ మండగిరి రాజశేఖర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఒడ్డే కురుమన్న, పరుశరామ్, బాలబ్రహ్మం, బోయ బాబు, పెద్ద పరుశరామ్, గొల్ల నరసింహ, అర్జునయ్య తదితరులు పాల్గొని మృతదేహానికి నివాళులర్పించడం జరిగింది.

## ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కవిత



**మదనాపురం మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్, టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్ కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, భూత్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు నివాళులు అర్పించిన నిరంజన్ రెడ్డి.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగపురం మండలనికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కీ.శే" బొడ్రాతి ధర్మరాజు నాయుడు అకస్మాత్తుగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి నివాళులు ఆర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి , కుటుంబానికి ధైర్యాన్ని కల్పించి భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల్ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు మండల పార్టీ ప్రెసిడెంట్ వెంకటస్వామి , తెరాస ఉద్యమ సీనియర్ నాయకులు పర్వతాలు, మండల నాయకులు పృథ్వీరాజ్ ,సుదర్శన్ రెడ్డి, మాజీ రైతుబంధు అధ్యక్షుడు గౌడ నాయక్ ,మాజీ సర్పంచ్ సత్యం యాదవ్ , చందాపుర్ కురుమూర్తి ,మాజీ ఎంపీటీసీ జలీల్, నగరాల సర్పంచ్ రాధాకృష్ణ,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు , దుబ్బ కృష్ణయ్య,పాల రాజు, కృష్ణ ముదిరాజ్, రంగస్వామి యాదవ్,చంద్రయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరాజు మృతదేహానికి నివాళులర్పించిన రాజేంద్రప్రసాద్.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన బొడ్రాతి ధర్మరాజు నాయుడు మంగళవారం అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో మృతిచెందినారు. మరణ విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ బుధవారం ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధర్మరాజు ఇంత చిన్న వయసులో ఇలా అకాల మరణం చెందడం చాలా బాధాకరమని కుటుంబ సభ్యుల వారిని ఓదారుస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బి. కుమ్మరి గోవిందు, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** మరికల్ మండల కేంద్రంలో స్థానిక హరిజన వాడలో కొండేటి రాజమ్మ మొగులప్ప గార్ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగొంది వీరన్న. పట్టణ అధ్యక్షుడు కే హరీష్ కుమార్.సీనియర్ నాయకులు పెంటమీది రాఘవేంద్ర.జంగిడి రవి,పెంటమిది సత్యన్న,కొండేటి తిరుమలయ్య,పీ రామకృష్ణ, మండల యూత్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు.టీంకు గౌడ్.బోయ వెంకటేష్. సద్దాం,కొండేటి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సీనియర్ నాయకులు హఠన్మరణం

### - గ్రామంలో విషాద ఛాయలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు అపార మేధావి ఎన్నో ఏండ్లు గా గ్రామానికి అవిరాళంగా కృషిచేసిన మహా నాయకుడు భీంరెడ్డి(90) బుధవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు .గ్రామంలో విషాద సంఘటన చోటు చేసుకుంది.వత్తు గుండ్ల గ్రామానికి సర్పంచ్ గా మంచి నాయకునిగా అన్ని విధాల ప్రజలకు అండగా ఎన్నో పనులు చేశారని ,అయన చేసిన సేవలు మరువలేనివని, గ్రామస్తులు కొనియాడారు.గ్రామానికి పెద్ద దిక్కు కోల్పోయామని గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు.పెద్ద మనిషి మృతి పట్ల జిల్లాలో పలువురు ప్రముఖులు అయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు 25వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలి.

**- గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించిన సిఐటియు**

**- సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్.**




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికులతో కలసి సిఐటియు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం బుధవారం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను అచ్చంపేట ఖండించాలంటూ అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు బి రాములు సిఐటియు జిల్లా సహా కార్యదర్శి ఎస్ మల్లేష్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 2023 ఎన్నికల ముందర మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారు కానీ సంవత్సరం కావస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల 12 నెలలు కావస్తున్న పెండింగ్ లో ఉన్న జీతాల బకాయిలను చెల్లించడం లేదని అన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 34 రోజులపాటు సమ్మె చేస్తే మీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కార్యకర్తలు నాయకులు టెంట్ల దగ్గరకు వచ్చి వల్లమాలిన నీతి మాటలు చెప్పారని, కానీ ఇప్పుడు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వమంటే జీతాలు ఇవ్వకుండా నాంచుడు ధోరణి పెట్టినారని,ఇది ప్రభుత్వానికి కరెక్టయిన పద్ధతి కాదని అన్నారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి 60 నెంబర్ జీవోను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 27 28 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా టోకెన్ సమ్మెను ప్రారంభిస్తున్నాం ప్రభుత్వము ఈ సమ్మె కూడా స్పందించకపోతే జనవరి ఒకటో తారీకు నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జి. వేమయ్య కార్యదర్శి మద్దెలబండ బాలస్వామి వెంకటేష్ నాసరయ్య, బాలయ్య, రామచంద్రయ్య, విష్ణు, కిష్టయ్య, పద్మమ్మ, ఈశ్వరమ్మ,సరిత,హుస్సేన్, అమ్మ లక్ష్మమ్మ, నిరంజన్, అమ్మ పార్వతమ్మ బుజ్జమ్మ పద్మమ్మ,లక్ష్మమ్మ పార్వతమ్మ, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 7వ రోజు కు చేరుకున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

**- పలువురు నేతల సంఘీభావం**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విద్యాశాఖ లో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 7 రోజులుగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర సమ్మెకు బైఠాయించారు. బుధవారం రోజు సమ్మె శిబిరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు పలువురు సంఘీభావం ప్రకటించారు. ఇట్టి కార్యక్రమాని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్, సీపీఎం నాయకులు వెంకట్రామిరెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నర్సిములు, వ్యాయమ ఉపాధ్యాయులు సాయినాథ్, వెంకటప్ప, బాలరాజ్, వెంకటేష్, వేణుగోపాల్, బసంత్ రెడ్డి లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు గత కొన్నిరోజులుగా సమ్మెకు బైఠాయించిన ప్రభుత్వం కు చీమకుట్టినట్టు కూడా లేదని మీవి న్యాయమైన డిమాండ్లని కావున ప్రభుత్వం వీరి సేవలు గుర్తించి తక్షణమే వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పేట టిఎస్ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న అన్ని వింగుల వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారని కావున మిమ్మల్ని అందరిని బేషరతుగా రెగ్యులరైజ్ చేయాలని కోరారు మా సంఘం తరుపున మీకు మా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ కూలీ పని చేసే వారికి ఇచ్చే కూలికన్న మీకు తక్కువ వేతనం ఇవ్వడం ప్రభుత్వానికి సిగ్గుచేటని సమగ్ర శిక్ష ఉద్యోగులచే ప్రభుత్వం వెట్టిచాకిరి చేసుకుంటుందని కావున సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాక్ అధ్యక్షులు ఎల్లాగౌడ్,ప్రధాన కార్యదర్శి అల్తాఫ్,రాజశేఖర్, రాజు,మహిపాల్,గంగమ్మ,అనిత లు మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టి యు సి ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం టి యు సి ఐ రెండవ రాష్ట్ర మహాసభల పోస్టర్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జమిస్తాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రాఘవేందర్ మాట్లాడుతూ ఈనెల 22న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం భవనంలో మహాసభలు జరగనున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆటో కార్మికులను క్రియసీలక గా పాల్గొన్నామని,గత పది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలనలో ఆటో కార్మికుల సమస్యలు పట్టించుకోలేదన్నారు. అనేక దఫాలుగా మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారులకు మా సమస్యలు మొరపెట్టుకున్న స్పందించలేదన్నారు. అసెంబ్లీ ఎలక్షన్స్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని సంవత్సరానికి 12 వేలరూపాయలు ఇస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు అయిన కొన్ని రోజులకే మహాలక్ష్మి పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించారని, ఫలితంగా రాష్ట్రంలో ఆటో కార్మికుల రోజువారీ ఆదాయం తగ్గి కుటుంబ పోషణ భారంగా మారిందాన్నారు. ఆటో కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకునేందుకు మహాసభలు జరుగుతున్నాయని ఆటో కార్మికులంతా పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, నాగరాజు, శ్రీను వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు



**- ఇందిరమ్మ ఇల్లు అర్హులు అయిన వారికి ఇవ్వడం జరుగుతుంది గ్రామ కార్యదర్శి సాయన్న**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట్ల పర్వతాలు, ఎండి. జహీర్**

**మిడ్జిల్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట్ల పర్వతాలు ,జహీర్ తెలిపారు. బుధ వారం మిడ్జిల్ గ్రామ పంచాయతీలో ఉన్న దళిత వాడలో వున్న అర్హులైన వారిని కమిటీ ద్వారా పరిశీలించడం జరిగింది. గ్రామ సెక్రెటరీ సాయన్న గ్రామంలో తిరుగుతూ ఇతర నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని ఇంటికి వెళ్లి ఆ ఇంటి సమస్య తెల్సుకొని వారికి ఇందిరమ్మ ఇల్లు అర్హులు అయిన వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు ఎండి జహంగీర్, రామ్ గౌడ్, శారద, మేడిపల్లి మాధవి, బీర్ల బాలమ్మ, పారాధర్శకంగా గుర్తిస్తున్నాం అని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోట్ల పర్వతాలు, ఎండి జహీర్, మావీళ్ళ వెంకటయ్య ,రహీమ్, పంచాయతీ సెక్రటరీ సాయన్న ,కరోబార్ నరసింహ పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు హెూం మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలి



**- దేశంలోని బహుజన కులాల ప్రజలకు అంబేద్కర్ దేవుడే!**

**- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**

**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** పార్లమెంటు సాక్షిగా దేశ రాజ్యాంగ రక్షకుడు ప్రపంచ మేధావి అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి బీజేపీ వ్యతిరేకమని మరో సారి నిరూపితమయిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ భిక్షతోనే కేంద్ర మంత్రి పదవి అనుభవిస్తున్న విషయం అమిత్ షా కు తెలియధా అంటూ ఫైర్ అయ్యారు? దేశ ప్రజలకి అసలైన దేవుడు అంబేద్కర్ అని అలాంటి ప్రపంచ మేధావిని అవమానించడం బీజేపీ కుల,సంకుచిత రాజకీయాలకు నిదర్శనమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకుంటే బీజేపీ ఈ రోజు దేశాన్ని పరిపాలించేదా? అని ప్రశ్నించారు. తక్షణమే దేశ ప్రజలకు బీజేపీ హెూం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.

## సమస్య చిన్నది... నిర్లక్ష్యం పెద్దది..

**- మోటర్ స్టార్టర్ ను రిపేర్ చేయకపోవడంతో**
**- వారం రోజులుగా పెద్దమందడి కస్తూర్బా లో ఏర్పడిన మంచినీటి సమస్య**
**- నీరు సరిపోక...బట్టలు ఉతుక్కోలేక... ఒకటి. రెండు కు. కూడా ఇబ్బందులు పడుతున్న విద్యార్థినీలు**
**- కలెక్టర్ స్పందించాలని కోరుతున్న విద్యార్థులు**








**పెద్దమందడి మేజర్ న్యూస్ :** సంక్షేమ వసతి గృహాల్లో రాష్ట్రవ్యాప్తంగా సమస్యలు ప్రభుత్వాన్ని అతలాకుతలం చేస్తుంటే చిన్నచిన్న సమస్యలను పరిష్కరించకపోవడంతో అవి పెద్దవిగా మారి విద్యార్థుల పాలిట శాపంగా మారాయి. పెద్దమందడి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో గత వారం రోజులుగా మంచినీటి సమస్య ఏర్పడింది ఇందుకు కారణం సంపు మోటర్ కు సంబంధించిన స్విచ్ ఆఫ్ ఆన్ స్టార్టర్ పనిచేయకపోవడంతో మంచినీటి సమస్య ఏర్పడింది.. సమస్య చిన్నదే అయినప్పటికీ ఇక్కడ నిర్లక్ష్యం మాత్రం పెద్దగా గానే కనిపిస్తుంది. మిషన్ భగీరథ సంపు నుండి బాత్రూంలో మరియు హ్యాండ్ వాష్ సింకు.. బట్టలు ఉతుక్కునే హౌస్ దగ్గర కు వైపు లైన్ ఉంటుంది ఇక్కడ స్టార్టర్ పనిచేయకపోవడం వల్ల నీటి సరఫరా అంతట నిలిచిపోయింది దీంతో పాఠశాల ఆవరణలో ఉన్న మరో బోరు మోటర్ ద్వారా వస్తున్న నీటిని బకెట్ల ద్వారా పట్టుకొని విద్యార్థులు బట్టలు ఉతుక్కోవడానికి బాత్రూములకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంది.. చాలాకాలంగా ఈ సమస్య ఉన్నట్లు విద్యార్థులు తెలిపారు. పలుమార్లు స్టార్టర్ పనిచేయకపోవడం వల్ల రిపేరు చేయించిన మళ్లీ అదే సమస్య పునరావృతం అవుతుందనిలో వోల్టేజ్ సమస్య కారణంగా స్టార్టర్ తరచుగా పని చేయడం లేదని సిబ్బంది తెలిపారు.. కస్తూరిబా పాఠశాల సిబ్బంది సమ్మెలో ఉండటం వల్ల బుధవారం హిందీ టీచర్ వెంకటమ్మ మరియు సైన్స్ అనిత ఉపాధ్యాయురాళ్ళు ఇద్దరు మాత్రమే పాఠశాలలో విధులకు హాజరయ్యారు. కలెక్టర్ స్పందించి అయిన ఇక్కడ ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు ఉన్న ఈ కస్తూర్బా పాఠశాలలో సమస్య విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది చివరికి ఒకటి రెండు కు కూడా నీటి కొరత ఉన్నట్లు విద్యార్థులు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ కు నోట్ ఫైల్ పంపించాం జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని శుభలక్ష్మి పెద్దమందడి కస్తూర్బా పాఠశాలలో నెలకొన్న మంచినీటి సమస్యపై జిసిడిఓ శుభ లక్ష్మి మాట్లాడుతూ.. విద్యుత్ సమస్య కారణంగా పాఠశాలలో కొంత నీటి సమస్య ఏర్పడింది వాస్తవమని జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు నీటి సమస్యపై నోట్ ఫైల్ పంపడం జరిగిందని బాత్రూములకు నీరు సరఫరా అవుతున్నదని ఒకటి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని జిసిడిఓ తెలిపారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల మున్సిపాల్టీలో వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బి యం సంతోష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నది అగ్రహారంలో ఉన్న గద్వాల్ పట్టణంలో నీటి సరఫరా స్కీమ్ క్రింద చేపట్టిన ఫిల్టర్ ప్లాంట్‌ను సందర్శించి, అందులోని అన్ని విభాగాలను పరిశీలించారు. అమృత్ 2.0 పథకం కింద ప్రతిపాదిత కొత్త వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, 5 ఎంఎల్డి సామర్థ్యంతో నిర్మించబడే ప్లాంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంబారీ టౌన్‌షిప్ పనులను పరిశీలించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం హామీ నిధుల కింద జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. నల్లకుంటలో నిర్మాణంలో ఉన్న మల్టీపర్పస్ ఆడిటోరియం పనులను సందర్శించి, ఆడిటోరియం నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.కంపౌండ్ వాల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తేరుమైదనం, కృష్ణవేణి చౌక్ సమీపంలో వున్న అండర్ గ్రౌండ్ వర్షపు నీటి కాలువలను పరిశీలించారు. పనులన్నీ వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హేల్త్ డి.ఈ మల్లేష్, మున్సిపల్ ఏ.ఈ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న కారులో దుండగుల దోపిడి.



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు పట్టణానికి సమీపంలో గల మోడల్ స్కూల్ ఎదురుగా భారీ వాహనాలు ఆపు స్థలంలో అరుణాచల ప్రదేశ్ అరుణాచలఆలయం దర్శనానికి వెళ్లి వస్తు విశ్రాంతి కొరకు కారు పార్కు చేసి కారు లోపల నిద్రించారు. అంతే సంగతి.ఆ కేటుగాళ్లకు కన్ను పడిందంటే చాలు కారు లో ఉన్నది ఎవరైనా సరే, ఏ వస్తువులైన సరే మటుమాయం కావాల్సిందేనా కారులో ప్రయాణించు వారిని ఓ కంట కనిపెడుతూ అనుమానం రాకుండా కారు అద్దాలు పగలగొట్టి కారులో నిద్రిస్తున్న 6 మంది వ్యక్తులపై దాడి చేస్తూ అందులో మహిళల మెడలో ఉన్న14తులాల బంగారాన్ని గుర్తి తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కుజాన్ గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులు అరుణాచలం తీర్థయాత్రకు వెళ్లి తిరిగి ప్రయాణం విశ్రాంతి కొరకు మాడల్ స్కూల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో విశ్రాంతి కొరకు వారు కారు అపి నిద్రిస్తున్న సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వారి కారు అద్దాలు పగలగొట్టి వాళ్లపై దాడి చేసి అందులో ఉన్న ముగ్గురు మహిళ మెడలో బంగారు గొలుసులు లాక్కున్నారు. కార్ లో ఉన్న సంతోష్ శ్రీకాంత్ ప్రణీత్ తిరగబడడంతో వారు పారిపోయినట్లు పోలీసులకు సమాచారం అందడంతో గాయపడిన బాధితులను మహబూబ్నగర్ ఆసుపత్రికితరలించినట్లు సమాచారం.ఈ సమాచారం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం తో వేలిముద్రల సేకరణ చేసి బాధితుల నుంచి వివరాలు సేకరించారు.వారి వెంట వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు, కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి,శ్రీరంగాపూర్ ఎస్ఐ రామకృష్ణ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ పరిశీలన
## మహిళలు కుట్టు మిషన్ ద్వారా నైపుణ్యం పెంపొందించుకోవాలి.
### జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్బిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ను బుధవారం అదనపు జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఉన్నతి ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ ద్వారా మహిళలు మంచి నైపుణ్యాన్ని సంపాదించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి ఉమాదేవి, ఏపీడి. సుల్తాన్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీఎం శ్రీనివాసులు, ఏపీఓ రఘు, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చెరుకు ట్రాక్టర్లను నడపాలి అవగాహన కల్పించిన ఎస్సై శేఖర్ రెడ్డి



**మదనాపురంమేజర్ న్యూస్:** వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నడపాలని చెరుకు ట్రాక్టర్ల డ్రైవర్లకు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలో బుదవారం నాడు అవగాహన కల్పించి మాట్లాడారు. ఖచ్చితంగా సమయ పాలన పాటించాలని వివరించారు.ఎదురుగా వస్తున్న వాహన దారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించిన ట్రాక్టర్లను ఎడా పెడాగా నడిపిన చర్యలు తప్పవని సూచించారు.రోడ్ల పక్కల ఉన్న పెద్ద పెద్ద చెట్ల కొమ్మల తాకిడి వల్ల వాహనాన్ని కుడివైపుకు తీసుకునేటప్పుడు వెనక వస్తున్న వాహనాలను గమనించి నడపాలని, అతి వేగంతో ఉండి డస్ట్ రోడ్ల దగ్గర గుంతలు చేస్తూ ఇతరులకు ప్రమాదాలను కలిగించవద్దన్నారు.ముఖ్యంగా సాయంత్రం సమయాన విచ్చల విడిగా చెరుకు ట్రాక్టర్లు తిరగడంతో ఎంతో మంది అయోమయానికి గురై డ్రైవింగ్ లో ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం ఉందన్నారు.అందుకు రాత్రి పూట ఒక సమయ స్ఫూర్తిని ఎంచుకొని చెరుకుని తీసుకెళ్లాలని సూచించారు.గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని వెల్లడించారు.అవగాహన కల్పించి వారిలో ఎస్సై శేఖర్ రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రజలకు అందుబాటులో లేని ఆధార్ సెంటర్ అవసరమా...?

**- తాసిల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న అధికారుల పర్యవేక్షణ కరువు...!**
**- ప్రతిరోజు ఆధార్ సెంటర్ కు వచ్చి ఆకలి మంటతో వెను తిరుగుతున్న - పెద్దమందడి మండల ప్రజలు...**



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రతి మండలంలో ఒక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసింది... కానీ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా పెద్దమందడి మండల కేంద్రంలోని విరాట్ ఆధార్ సెంటర్ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండల ప్రజలు విద్యార్థులు రైతులు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ప్రభుత్వం నిర్మించిన భవనాన్ని ఆధార్ సెంటర్ కు ఇచ్చారు.. అధికారుల పర్యవేక్షణ ఉంటుందని తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాల ఆవరణలోనే ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసినప్పటికీ ఇక్కడ అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది ఆధార్ సెంటర్ నిర్వాహన పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు సమయపాలన విషయంలో అధికారులు ఆధార్ సెంటర్ నివాకునికి ఆదేశాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.. బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలు అయినా తాసిల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న విరాట్ ఆధార్ సెంటర్ తాళం వేసుకొని ఉండడంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆధార్ సెంటర్ కు వచ్చి సెంటర్ నిర్వాహకుని కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ప్రతిరోజు ఇలాగే ఉంటుందని అక్కడికి వచ్చిన ప్రజలు తెలిపారు.. పెద్దమందడి మండల కేంద్రమైనప్పటికీ అక్కడ సరైన సౌకర్యాలు భోజన వసతి కూడా లేకపోవడంతో ఆధార్ సెంటర్ నిర్వాహి కోసం మధ్యాహ్నం రెండు గంటల వరకు వడిగాపులు కాసి చేసేదేమీ లేక ఆకలి మంటతో గ్రామాలకు వెళ్తామని అక్కడికి వచ్చిన జనాలు తెలిపారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్. ఆధార్ మరియు మీ సేవ కేంద్రాల బాధ్యతలు చేసే జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకొని ప్రజలకు అందుబాటులో ఆధార్ సెంటర్ సేవలు ఉండే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు..

## 2022 - 23 రబి సీజన్ ధాన్యానికి వేలం వేసిన డబ్బులను మిల్లర్ లు వెంటనే చెల్లించాలి...
### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబి..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 2022-23 రబీ సీజన్ వేలం వేసిన ధాన్యానికి సంబంధించి మిల్లర్లు వెంటనే డబ్బులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 రబీ సీజన్ వేలం వేసిన ధాన్యానికి సంబంధించి మిల్లర్లు వెంటనే డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో సహకరించిన మిల్లర్లకే రాబోయే రోజుల్లో ధాన్యం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

